## కాలమ్ వరాలని కథ

ఢిల్లీలో ట్రాన్సిస్టర్ బాంబుల వార్త విన్న అనంతం గుండెల్లో గుబులుగా ఉంది. పైగా పక్కింటి రజని కాలేజీ రోజుల్లో ఉగ్రవాది అని తెలిసి మరీ కంగారు పడిపోతున్నాడు. ప్రేమ పైత్యం ఒలకబోసి రజని చేతి దెబ్బ రుచి

### భయం

చూసిన అనంతరరాఆవిడ తప్పక ఉగ్రవాది అయుంటుందని నమ్మాడు. ఒక రోజు రజని ఎవరూ చూడకుండా నీట్‌గా ప్యాక్ చేసిన వస్తువొకటి మైదానంలో పారేయడం చూసిన



అనంతం వణికిపోయాడు. వెంటనే పోలీసులకు కబురు చేసాడు. పోలీసులూ, ప్రేలుడు నిపుణులూ రంగంలో దిగారు. కాని ఎంత ప్రశ్నించినా రజని మొహం ఎర్రబడుతోందే తప్ప ఆ వస్తువేమిటో చెప్పడం లేదు. "సందేహం లేదు అది టైమ్ బాంబే"నన్న అనంతం మాటలతో చుట్టూ ఉన్న జనం కూడా ఏకీభవించారు. అందరి ఎదురుగా అతి జాగ్రత్తగా ప్యాక్ విప్పబడుతూంది. అందరిలో ప్రతిక్షణం మొహాలూ తెల్లబడితే రజని మొహం ఎర్రబడింది. ఇంతకీ దాన్లో చక్కగా పేర్చబడిన ఖాళీ నిరోధ్ ప్యాకెట్లున్నాయి.

—పరిమళా కౌకూర్

# ఆంధ్రజ్యోతి
## సచిత్ర వార పత్రిక

# కార్టూన్ల పోటీ

* 20 ఉత్తమ కార్టూన్లకు 20x75-1500 రూపాయలు
* రెండు ఉత్తమ కార్టూన్ బొమ్మల కథలకు 500x2-1000రూపాయలు
(10 లేదా 12 పేజీలకు మించని కథ)
* స్ట్రిప్ కార్టూనులు 50x50-2500 రూపాయలు

తెలుగు కార్టూనిస్టులు యీ సదవకాశాన్ని వినియోగించుకొని ఉత్తమమైన చిత్రాలను గీసి 5000 రూపాయల బహుమతులను గెలుచుకొంటారని ఆశిస్తున్నాము.

## నిబంధనలు:

* ఒక కార్టూనిస్టు ఎన్ని బొమ్మలయినా పంపవచ్చు. ఎన్ని పోటీలలోనయినా పాల్గొనవచ్చును
* కాపీ కార్టూనులు, అనుసరణలు పంపరాదు.
* కార్టూనులు తమ సొంతమని, అనుసరణలు కావని హామీ పత్రం జతపరచాలి.
* బహుమతికి యోగ్యం కాని, అంగీకరింపని కార్టూనులు త్రిప్పి పంపగోరేవారు సొంత చిరునామాతో స్టాంపులు అతికించిన కవరు విధిగా జతచేయాలి.
* బహుమతి నిర్ణయం ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానిదే తుది తీర్పు. ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
* బహుమతి పొందిన కార్టూన్లుగాక వచ్చిన వాటిలో మంచివి ఉంటే ఆయా కార్టూన్లను ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో వీలువెంబడి ప్రచురించగలము.
* కార్టూనిస్టులు తమ కార్టూన్లను

కార్టూన్ల పోటీ
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
పోస్టుబాక్స్ - 712
విజయవాడ-520 010

చిరునామాకు పంపాలి.

గడువు తేదీ మార్పు: 31-8-1985

—ఎడిటర్